# ఎన్టీఆర్ సర్కిల్ పసుపుమయం

**విజయవాడ సిటీ:** రైతుగర్జన ర్యాలీ కోసం పటమట ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతాన్ని పార్టీ నాయకులు పసుపు తోరణాలతో పసుపుమయం చేశారు. పటమట ఎన్టీఆర్ సర్కిల్ చుట్టూ.. పసుపు రంగు తోరణాలతో అలంకరించారు. ఉదయం నుంచి ఎన్టీఆర్ విగ్రహానికి, సర్కిల్‌కు అలంకరణ పనులు ప్రారంభించారు. సుమారు రూ. 70 వేల ఖర్చుతో, ఎన్టీఆర్ సర్కిల్‌ను పూలతో అలంకరించారు. బెంగుళూరు నుంచి తెప్పించిన జరబరా పూలు, ఆస్పరాగస్ గడ్డితో సర్కిల్ గ్రిల్స్‌ను, ఎన్టీఆర్ విగ్రహం దిమ్మకు అలంకరించారు. కలకత్తా నుంచి ప్రత్యేకంగా తెప్పించిన బంతిపూలు దండలతో సర్కిల్ చుట్టూ అలంకరించారు. మధ్యాహ్నం 11 గంటల వరకు పూలతో అలంకరించారు. సర్కిల్ మధ్యలో ఉన్న ఫౌంటెన్‌ను మట్టితో కప్పేసి దానిపై కార్పెట్లు పరిచారు. తెలుగుదేశం పార్టీ వాలంటీర్లు సర్కిల్ చుట్టూ నిలబడి, అలంకరణ పాడవకుండా చూశారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిలబడేందుకు డివిజన్ నాయకులు పోటీ పడ్డారు. సర్కిల్ లోపల ఎవరూ నిలబడవద్దని ఖాళీ చేయాలని బి.సి. సెల్ అర్బన్ నాయకులు శొంఠి సురేష్ కుమార్ చెప్పడంతో డివిజన్ నాయకులు వాగ్వాదానికి దిగారు. పార్టీ కార్యదర్శి నాగుల్ మీరా సర్దిచెప్పారు.